ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.02.06.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యమన్మార్ శాంతి, సామరస్యాల కోసం సాగిస్తున్న ప్రయత్నాలకు భారత్ మద్దతు కొనసాగుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. ఈ నెల 11వ తేదీ నుండి న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరగనున్న '13వ బ్రిక్స్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.
3. పశ్చిమ ఆసియా పరిస్థితుల నేపథ్యంలో ఇంధనం, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది.
4. రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ మధ్యప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లలో ఈరోజు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------

**REV PREZ-MYANMAR PREZ**

భారతదేశపు యాక్ట్ ఈస్ట్, మహాసాగర్, పొరుగువారికే మొదటి ప్రాధాన్యం, విధానాలలో మయన్మార్ ఒక ముఖ్యమైన భాగస్వామి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాష్ట్రపతి భవన్‌లో మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ - రాష్ట్రపతి ముర్ముతో సమావేశమైన సందర్భంగా ఇరు దేశాల మధ్య శతాబ్దాల నాటి సాంస్కృతిక, నాగరికత, ఆధ్యాత్మిక సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఆగ్నేయాసియాకు మయన్మార్ భారతదేశపు ప్రవేశ ద్వారం అని, భారత్ తో భూ సరిహద్దును పంచుకునే ఏకైక ఆసియాన్ దేశం మయన్మార్ మాత్రమేనని రాష్ట్రపతి అన్నారు. మయన్మార్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినందుకు యు మిన్ ఆంగ్ కు అభినందనలు తెలిపారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం

చేయడానికి కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి భారత్ ఎదురుచూస్తోందని చెప్పారు. మయన్మార్ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా వారి ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి భారత్ సిద్ధంగా ఉందని రాష్ట్రపతి చెప్పారు. శాంతి, సామరస్యాల కోసం సాగిస్తున్న ప్రయత్నాలకు భారత్ మద్దతు కొనసాగుతుందని అన్నారు. భవిష్యత్ లో రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఇరువురు నేతలు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------------

**MANOHAR LAL-BRICS URBANISATION**

ఈ నెల 11వ తేదీ నుండి న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరగనున్న '13వ బ్రిక్స్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రజల కోసం నగరాలు సమగ్ర, పట్టణ భవిష్యత్తు కోసం బ్రిక్స్ సహకారం అనే ఇతివృత్తంతో ఈ సదస్సు నిర్వహిస్తారు.. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ నిన్న  న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నగరాల ప్రణాళిక, పాలన, అభివృద్ధిలో ప్రజలకే ప్రాధాన్యత ఇచ్చే విధానాన్ని ఈ ఇతివృత్తం ప్రతిబింబిస్తుందని అన్నారు.

**NSD**

-----------------------------

**JITAN RAM- AFRICA**

భారత్, దక్షిణాఫ్రికాల దేశాల మధ్య ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన, సమగ్ర అభివృద్ధిలో MSME రంగానికి ఉన్న కీలక పాత్రను బలోపేతం చేసే అవకాశాలను అన్వేషించాయి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ నిన్న న్యూఢిల్లీలో దక్షిణాఫ్రికా చిన్న వ్యాపార అభివృద్ధి శాఖ మంత్రి స్టెల్లా టెంబిసా నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఇరుపక్షాలు పరస్పర సహకారం ఉన్న రంగాలపై చర్చించినట్లు MSME మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆర్థిక సహాయాన్ని పెంచడం, వ్యాపారాలను ప్రోత్సహించడం,

డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడం, అలాగే MSME అభివృద్ధిలో నైపుణ్యాలను బలోపేతం చేయడంపై చర్చించారు. ఇరు దేశాలలో MSMEల వృద్ధి, పోటీతత్వానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి భారత్, దక్షిణాఫ్రికాలు నిబద్ధతను కలిగి ఉన్నట్లు పేర్కొన్నాయి.

**NSD**

**-----------------------------**

**PATIL- CAMPAIGN**

కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ నిన్న న్యూఢిల్లీలో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2026 పై అవగాహన కోసం 'స్వచ్ఛ్ గావ్, సురక్షిత్ జలవాయు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చిన 'ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2026' పై అవగాహన కల్పించడం, ప్రజలను చైతన్యపరచడం ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశ్యం. ఈ ప్రచారం, ఈనెల 5న "ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంతో ముగుస్తుంది. అన్ని గ్రామ పంచాయతీలు ఈ ప్రచారం సాధించిన విజయాలు, స్వచ్ఛ భారత్ మిషన్ నిబంధనలపై చర్చిస్తాయి.

**NSD**

**-----------------------------**

**REV. INTER- MINISTERIAL**

పశ్చిమ ఆసియా పరిస్థితుల నేపథ్యంలో ఇంధనం, ఆహార ధాన్యాలు, ఎరువులు, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

పశ్చిమ ఆసియాలో ఇటీవలి పరిణామాలపై న్యూఢిల్లీలో జరిగిన అంతర-మంత్రిత్వ శాఖల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి అనుపమ్ మిశ్రా మాట్లాడుతూ.. రికార్డు స్థాయి వ్యవసాయ ఉత్పత్తి, నిత్యావసర వస్తువుల నిల్వలు, ఆహార భద్రత పరంగా భారత్ సురక్షితమైన స్థానంలో ఉందని అన్నారు. దేశంలో పప్పుధాన్యాల నిల్వలు గత మూడేళ్లలో అత్యంత గరిష్ట స్థాయిలో ఉన్నాయని చెప్పారు.

ఆహార, ప్రజా పంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి సి. శిఖ మాట్లాడుతూ.. వచ్చే నెల 1వ తేదీ నాటికి 513 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమల నిల్వలు ఉన్నాయని తెలిపారు.

**NSD**

----------------------------

**JAISHANKAR-AUSTRALIA DPM**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో ఆస్ట్రేలియా ఉప ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్‌తో సమావేశమయ్యారు. ప్రాంతీయ పరిణామాలు, ఇండో-పసిఫిక్ ప్రాంతం, ఇరు దేశాల మధ్య ఉన్న 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై తమ అభిప్రాయాలు పంచుకున్నట్లు జైశంకర్ పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**MEA BRIEFING MYANMAR**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ మధ్య న్యూఢిల్లీలో విస్తృతస్థాయి చర్చలు జరిగాయి. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు, రక్షణ, భద్రత, సరిహద్దు నిర్వహణ, అభివృద్ధి సహాయం, సాంస్కృతిక మార్పిడి, ప్రాంతీయ పరిస్థితులపై ఇరు నేతలు చర్చించారు. చర్చల అనంతరం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాతో మాట్లాడుతూ... వాణిజ్యం, పెట్టుబడులు, అభివృద్ధి సహకారం, ఆరోగ్యం, విద్య, ఇంధన రంగాలలో మరింత సన్నిహితంగా పనిచేయడానికి ఇరుపక్షాలు ఆసక్తి చూపినట్లు తెలిపారు.

మయన్మార్ సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రతకు భారత్ ఇచ్చే మద్దతును నరేంద్రమోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. భారత భద్రతకు ముప్పు కలిగించే ఎలాంటి చర్యలకైనా మయన్మార్ భూభాగాన్ని అనుమతించబోమని ఆ దేశ అధ్యక్షుడు హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత్-మయన్మార్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2 బిలియన్ డాలర్లకు పైగా ఉందని పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**EVE IMD-WEATHER**

రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ మధ్యప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లలో ఈరోజు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కర్ణాటక, కేరళ, మాహె, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, కొంకణ్, గోవా, లక్షద్వీప్, మహారాష్ట్ర, రాయలసీమ, సౌరాష్ట్ర, కచ్, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిశా పశ్చిమ బెంగాల్ సిక్కింలలో ఉక్కపోతతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని కూడా ఐఎమ్‌డి పేర్కొంది.

**NSD**

**-----------------------------**

**SC-NEET**

నీట్-యూజీ 2026 పునఃపరీక్షను ప్రస్తుతం ఉన్న ఆఫ్‌లైన్ విధానానికి బదులుగా, కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించాలంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించింది. పరీక్ష రద్దు అయిన తర్వాత నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఈ సమయంలో పునఃపరీక్షను సిబిటి మోడ్‌లో నిర్వహించే ప్రసక్తే లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం ఈ వ్యవహారానికి సంబంధించిన తదుపరి విచారణను కోర్టు జూలై 27వ తేదీకి వాయిదా వేసింది.

**NSD**

**-----------------------------**

## ANNAPURNA DEVI-RANCHI

కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి రాంచీలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కలుసుకున్నారు. వినోబా భావే విశ్వవిద్యాలయం నుండి సర్ జె.సి. బోస్

విశ్వవిద్యాలయానికి అనుబంధ మార్పు వల్ల కోడర్మా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ సమస్యకు సానుకూల పరిష్కారం లభిస్తుందని ఆశిస్తూ, కేంద్ర ప్రజా సంక్షేమ పథకాల అమలుపై కూడా ఇరువురు నేతలు చర్చించారు.

**NSD**

**----------------------------**

**SANJIO EP-1 01.06.2026**

**REV PREZ-MYANMAR PREZ**

**President Droupadi Murmu today said that Myanmar is an important partner in India’s Neighbourhood First, Act East, and MAHASAGAR policies. Welcoming Myanmar President U Min Aung Hlaing at Rashtrapati Bhavan, President Murmu said that India and Myanmar share deep cultural, civilizational, and spiritual ties that go back centuries. Highlighting Myanmar’s significant relationship with India, the President said that Myanmar is India's gateway to Southeast Asia, as it is the only ASEAN country that shares a land border with India. Congratulating President Hlaing on assuming office as the President of Myanmar, President Murmu said that India looks forward to working closely with the new Government to strengthen the bilateral partnership further. The President highlighted that India stands ready to support the Myanmar Government’s efforts in line with its priorities. She also conveyed India’s steadfast support for Myanmar’s pursuit of peace and reconciliation. The President said that connectivity is an important pillar of the India-Myanmar partnership, and expressed hope that ongoing connectivity projects will be completed at the earliest with the support of the Myanmar Government.**

**President Murmu noted that the India-Myanmar trade relationship has expanded in sectors such as pharmaceuticals, machinery, and agricultural products. The President underlined**

**that bilateral trade still remains below its potential, and the two sides can work together to enhance it further. The two leaders expressed confidence that the friendship between India and Myanmar will continue to grow stronger in the years ahead.**

**<><>ANAND/RISHU/1945**

**SKS NP-I 01.06.2026**

**JITAN RAM- AFRICA**

Micro, Small and Medium Enterprises, MSME Minister Jitan Ram Manjhi today met a delegation from South Africa led by Minister of Small Business Development, Stella Tembisa Ndabeni in New Delhi. The meeting focused on exploring opportunities to strengthen cooperation and collaboration in the MSME sector, recognizing its vital role in economic growth, employment generation, and inclusive development. The Ministry of MSME inforemd that both sides discussed potential areas of cooperation. These areas are enhancing access to finance, promoting enterprise formalization, accelerating digitalization, strengthening entrepreneurship and skilling in MSME development.

The meeting reflected the shared commitment of India and South Africa to deepen bilateral engagement and foster a supportive ecosystem for the growth and competitiveness of MSMEs in both countries.<>

**DIPENDRA/ADITYA/2232 HRS**

**SKS NP-I 01.06.2026**

**PATIL- CAMPAIGN**

Union Jal Shakti Minister C.R. Patil today launched the Swachh Gaon, Surakshit Jalvayu campaign for awareness on the Solid Waste Management Rules, 2026, in New Delhi. The campaign will focus on awareness generation regarding the themes of Mission Life, behaviour change and environmental protection. Swachh Bharat Mission (Grameen) 2.0 supports the vision of Mission Life through its focus on 4Rs (Refuse, Reduce, Reuse, Recycle) of Plastic Waste Management and 3Rs (Reduce, Reuse, Recharge) of Greywater Management. Another focus of the campaign is awareness generation and sensitization for Solid Waste Management Rules, 2026,

which have come into effect from 1st April this year. The campaign will include structured activities and will culminate with “Ek Ped Maa Ke Naam” plantation drive and a Special Gram Sabha on 5th June 2026, where achievements of the campaign and awareness on Swachh Bharat Mission Rules 2026 will be discussed by all Gram Panchayats.

Inaugurating the campaign in hybrid mode, Mr Patil lauded the success of the Swachh Bharat Mission and also highlighted that more than 5 lakh villages have successfully declared themselves ODF Plus (Model). He mentioned that this milestone builds on the monumental foundation of Gandhi's Swachh Bharat vision, which was taken further and has achieved significant milestones under the leadership of Prime Minister, Narendra Modi in the last 12 years. He noted that both initiatives will further strengthen jan bhagidari and environment conservation.<>

**DIPENDRA/ ADITYA/2232 HRS**

**SANJIO EP-1 01.06.2026**

**JAISHANKAR-AUSTRALIA DPM**

External Affairs Minister Dr S Jaishankar today met Australian Deputy Prime Minister and Defence Minister Richard Marles in New Delhi. In a social media post, the External Affairs Minister said that he shared assessments on regional developments, Indo Pacific and further advancement of the Comprehensive Strategic Partnership.

**<><>ANAND/RISHU/2055**

**SANJIO EP-I**

**01.06.2026**

**REV. INTER- MINISTERIAL**

**The Government today assured citizens that adequate arrangements are in place to ensure uninterrupted supplies of fuel, foodgrains, fertilisers and other essential commodities despite the evolving situation in West Asia.**

**Addressing an Inter-Ministerial Briefing on Recent Developments in West Asia in New Delhi, Additional Secretary in the Department of Consumer Affairs Anupam Mishra has said that India remains well-positioned in terms of food security, backed by record agricultural production and adequate stocks of essential commodities. Speaking on the country's food supply situation, Mr. Mishra said that amid ongoing geopolitical tensions, India’s food**

**price stability is being supported by a record food grain production of 3 thousand 766 lakh metric tonnes, while pulses production has reached a record level of over 274 lakh metric tonnes. Mr. Mishra said that imports of pulses have declined significantly compared to previous years due to increased domestic output. He added that government stocks of pulses are at their highest level in the last three years, enhancing the government's capacity to undertake market interventions whenever required.**

**Byte-Anupam Mishra**

**Joint Secretary, Department of Food and Public Distributions C. Shikha, highlighting the availability of foodgrains, said that stocks remain well above the prescribed buffer norms. She said that as of today, wheat stock in the Central Pool stood at 513 lakh metric tonnes (LMT) against the prescribed buffer norm of over 276 LMT for 1st of the next month.**

**BYTE- C. Shikha,**

**BYTE- Mukesh Mangal**

**<><>ISHANI/SHIVANG/ANAND/2037**

**SANJIO EP-1 01.06.2026**

**MANOHAR LAL-BRICS URBANISATION**

India will host the two-day 13th BRICS Urbanisation Forum in New Delhi, starting the 11th of this month. The Urbanisation Forum will be held under the theme 'Cities for People: BRICS Cooperation for Inclusive and Resilient Urban Futures'. Minister for Housing and Urban Affairs, Manohar Lal today announced this during a press conference in New Delhi.

Speaking at the press conference, the Union Minister said that the theme reflects India's approach which gives centrality to people in the planning, governance, and development of cities. Mr Lal said that the Forum comes at an important moment, as many BRICS nations are experiencing rapid urban growth while addressing common challenges of housing, mobility, climate risk, municipal capacity, urban finance, and service delivery.

With the 13th BRICS Urbanisation Forum in 2026, India is hosting the

Forum for the fourth time. Since its inception, the Forum has served as the dedicated ministerial platform for BRICS countries to exchange urban policy experience, identify shared priorities, and contribute urban inputs to the broader BRICS process.

**ANAND/RISHU/1944**

**SANJIO** **EP-I**

**01.06.2026**

**EVE IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange alert for thundersquall conditions over Rajasthan, Gujarat, West Madhya Pradesh, Odisha and Coastal Andhra Pradesh till tomorrow.

The weather agency has predicted heavy rainfall over Interior Karnataka, Kerala, Mahe, Lakshadweep, Tamil Nadu, Puducherry and Karaikal tomorrow. The Met Department has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Haryana, Chandigarh, Delhi, Uttarakhand, West Uttar Pradesh, Chhattisgarh, Jharkhand, Sub-Himalayan West Bengal and Sikkim till tomorrow. It also forecast thunderstorms accompanied by lightning over Konkan and Goa, Lakshadweep, Maharashtra, Rayalaseema, Saurashtra and Kutch, Telangana and Andaman and Nicobar Islands till tomorrow. Similar conditions are likely to prevail over Coastal Karnataka, Himachal Pradesh and South Interior Karnataka tomorrow.

The IMD has also predicted hot and humid weather conditions over Arunachal Pradesh, Assam, Meghalaya, Coastal Andhra Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha and Sub-Himalayan West Bengal and Sikkim during the next two days.

**<><>ISHANI/2011**